[డి. ఎస్. పి.గారి బంగళాలో డ్రాయింగ్ రూం. సోఫాలు,అలంకరణలు బహు సామాన్యం.]

(డి. యస్. పి.గారు సూటు, బూటు ధరించి నోటిలో పైపు నందించి కాలు గాలిన పిల్లిలాగ ఇటూ అటూ తిరుగుతూ వుంటారు. వెనుక యుద్ధభేరీ వాయిద్యం)

[ప్రవేశం సబిన్‌స్పెక్టరు। అతి వినయం. సబినస్పెక్టరు దుస్తుల (యూనిఫామ్)లో ఉంటాడు. నిక్కరు. బూటు. మేజోళ్ళు మోకాళ్ళ వరకు

డి. యస్. పి గారు తల ఎత్తి చూడగానే బిర్ర బిగుసుకుపోయి పెద్ద శాల్యూట్ చేస్తాడు. అలా చేస్తూనే వుంటాడు.

డి. యస్. పి గారు తీక్షణంగా చూసి 'ఉ' అంటారు. సరే। సెల్యూట్ పూర్తి అవుతుంది।]

(అయితే డి.యస్.పి గారు కాలు గాలిన పిల్లి లాగ తిరుగుతూనే వుంటారు. వెనకాలే సబిన్‌స్పెక్టరుగారు కూడా . తిరుగుతూ వుంటారు. డి.యస్.పి గారు ఆగినప్పుడు సబిన్‌స్పెక్టరుగారు కూడా ఆగుతారు. డి. యస్.పి. దొరగారు నడిచినప్పుడు కంగారుగా ఎస్. ఐ. కూడా నడుస్తారు.

దొరగారు హఠాత్తుగా ఆగారు.

తీక్షణంగా ఎస్ ఐ వైపు చూశారు.

ఎస్. ఐ. బిర్రబిగుసుకుపోయి లాంగ్ సెల్యూట్ చేస్తాడు. సరే దొరగారు అతని ముఖంలోకి చూసి 'ఉ' అంటారు. సెల్యూట్ పూర్తి అవుతుంది )

ఎస్. ఐ. : తమరు కబురంపారా సార్। తమ పిలుపు వినగానే రెక్కల గుర్రం ఎక్కి మీ ముందు వాలాను సార్। తమ సేవకుణ్ణి. తమ గులాంని సార్.

దొరగారు: ప్రెస్టేజి ప్రెస్టేజి.

ఎస్.ఐ. : చెప్పండి సార్. బోలోసాబ్ ఆకాశంనుంచిఅప్సరసను తెమ్మంటారా? భూలోకంనుంచి రంభను తెమ్మంటారా? పాతాళం నుంచి మత్స్యకన్యను పట్ట మ్మంటారా? ఆజ్ఞాపించండి సార్ బోలోజీ।

దొర : ఆనర్

ఎస్.ఐ. ఆర్డర్ వెయ్యండి సార్. పారిస్ నుంచి షాంపెయిన్. మాస్కో నుంచి వాడ్కా. బెర్లిన్ నుంచి బీర్.స్కాట్లండ్ నుంచి స్కాచ్ విస్కీ।

దొర : పరువు

ఎస్.ఐ. :కమాండ్ చెయ్యండిసార్ టర్కీ నుంచి టర్కీ కోడి. చిదంబరం నుంచి తాండూర్ చికెన్. బెల్జియం నుంచి బీఫ్ వేపుడు. ఏది తెమ్మంటే అది తెప్పిస్తాం సార్.

దొర: ఘోరమైన.

ఎస్.ఐ. : ఏమయింది సార్ ?

దొర: దొంగతనం. తెఫ్ట్.

ఎస్.ఐ. : ఎక్కడ సార్?

దొర : యిప్పుడే

ఎస్. ఐ. : (తనలో ఇక్కడే. ఇప్పుడే) చెప్పండి సార్ ఆ దొంగను పట్టికట్టి కొట్టి. తెచ్చి మీకాళ్ళముందుపారేస్తాను.

దొర : తెఫ్ట్-దొంగతనం

ఎస్.ఐ. : ఘోరం ఘోరాతిఘోరం

దొర : నీవు ఎస్ ఐ వి

ఎస్. ఐ. : ఎస్ సార్.

దొర : ఇంతకూ దొంగతనంలో ఏం పోయింది అని అడగవేం.

ఎస్ ఐ. :చెప్పారు కద సార్ 1 ఆనర్. 2 రెస్పెక్టు. 3 పరువు. 4ప్రతిష్ట పోయాయి అన్నారు కదాసార్.

దొర: పోయింది ఒకవస్తువు.అది అమూల్య మయింది.

ఎస్. ఐ. : ఎక్కడ వున్నాసరే భూత. భవిష్యత్. వర్తమాన కాలాలలో ఎక్కడ వున్నా సరే అండపిండ బ్రహ్మాండంలో ఎక్కడ దాచినాసరే ముల్లోకాలు గాలించి శోధించి.పరిశోధించి పోయిన వస్తువును తిరిగి తీసుకువచ్చి తమ పాదాల ముందు ఉంచుతాం.

దొర: ఓ కె.

ఎస్. ఐ : తమ ఆజ్ఞలు శిరసావహించడమే మా జీవితాశయం.

తమ కోరికల్ని మేం ఆజ్ఞలుగా శిరసావహిస్తాం. తమ ఆజ్ఞ అయితే లోకంలో ఉన్న దొంగల శిరసులన్నీ తమపాదాల వద్ద పారవేస్తాం. తమరు'ఉ'అంటే చాలు ప్రపంచంలోఉన్న దోపిడి దార్లనందరిని కట్ట కట్టుక వచ్చి తమముందు ఉరి తీస్తాం.

తమరు అనుమతి యిస్తే లోకంలో వున్న హస్తలాఘవంగాళ్ళ నందరిని లుంగచుట్టకు వచ్చి మీ ముందు ఖైమా చేసేస్తాం.

దొర: (తీక్షణంగా ఎస్.ఐ వంకచూస్తారు)

ఎస్ ఐ. : (మాటలు దూర దూరం చేసి స్వరం చిన్నది చేసి గొంతు మెల్లగా మూసేస్తాడు).

దొర: అసలు పోయిన వస్తువు ఏమిటని అడగవేం!

ఎస్. ఐ. : పోయింది ప్రెస్టేజి. రెస్పెక్టు. పరువు. ప్రతిష్ట అని చెప్పారుకదా సార్।

దొర: ఎఫ్. ఐ. ఆర్. రాసేదెవరు....?

ఎస్. ఐ. : ఈదాసుడే సార్ ఈ గులాం. (తనవైపు వేలు చూపిస్తాడు)

దొర: అందులో ఏం రాస్తావ్?

ఎస్. ఐ: కేసు కడతాను సార్।

దొర : స్టాపిట్.

ఎస్. ఐ. : సార్

దొర : పోయిన వస్తువు!


ఎస్.ఐ. : సార్.

దొర : ఒక విలువైనది. అది పోవడంతో దానితోపాటు : మన ప్రెస్టేజి. రెస్పెక్టు. పరువు. ప్రతిష్ట అన్నీ యిఒకునపద్దాయి.



# వైకుంఠపాళి

జి. సావిత్రి



ఎస్.ఐ. : సార్

దొర : నెక్లెసు!

ఎస్.ఐ. : సా ర్ ర్ ర్!

దొర : విలువైన రాళ్ళ నెక్లెస్!!

ఎస్ ఐ. : సార్ సార్ సార్.

దొర : పదివేలు ఖరీదు చేసే సురాజ్ మిల్సు వారి రాళ్ళ నెక్లెస్.

ఎస్.ఐ. : సార్. తెలిసింది సార్.

దొర : ఉ.... ఆ.... (ఆలోచిస్తాడు.)

ఎస్.ఐ. : పట్టేస్తాన్ పట్టుకొచ్చేస్తాన్

దొర : (మెల్లిగా) నీ పరువు. ప్రతిష్ఠ. ప్రెస్టేజి. రెస్పెక్టు ఈ రోజు ఈ కేసులో వున్నాయి తెలుసా!

ఎస్.ఐ. : (తనలో. 'నా ప్రమోషను, మోషన్ అంటే పైకి బదిలీ. అందులో అధికారం. ఆజ్ఞాధికారం అన్నీ యిందులో .... ఇమిడి వున్నాయి.' (బయటకు): తెలిసింది సార్. తెలిసింది!

దొర : చూడు

ఎస్.ఐ : సార్

దొర : మోడస్ ఆపరేండి...అంటే దొంగ తనం చేయబడిన పద్ధతి.... వైనం....

ఎస్ ఐ : ఎస్. సర్....

దొర : అవకాశాలు పరిశీలించాలి డిస్కస్ చేయాలి.

ఎస్.ఐ. : చెప్పండి సార్.

దొర : మన బంగళాలోకి ఇతరులు రావడానికి వీలులేదు.

ఎస్ ఐ : అవును సార్ వీలులేదంటే లేదు.

దొర : మన బంగళా తలుపులు బిగించాక ఎవ్వరు తలుపులు తీయలేరు.

ఎస్.ఐ. : అవును సార్ తెరవలేరంటే తెరవనే లేరు.

దొర : బయట టెలిఫోనువద్ద ఆర్డర్లీ.

ఎస్. ఐ. : అవును సార్. అతను లోపలికి రాలేదు.

దొర : మిగిలింది ఒకే ఒకడు-ఎవడు వాడు?

ఎస్.ఐ : దొరికాడు సార్.

దొర : ఎవడు వాడు.

ఎస్ ఐ. : వంటవాడు.

దొర : యస్. కరెక్టు.

ఎస్.ఐ. : తెలిసింది హుర్రా హుర్రా.

దొర : ఈ రసీదు చూడు (రశీదు యిస్తాడు)

ఎస్.ఐ. : తెలిసింది హుర్రా హుర్రా.


దొర : నౌ యు మే గో.

ఎస్.ఐ. : లాంగ్ సెల్యూట్ చేసి వెనక్కి వెనక్కి నడుస్తూ వెళ్ళిపోతాడు.)

(యుద్ధభేరీ మ్యూజిక్ మెల్లగా ఆగిపోతుంది)

## (రెండవ సీన్)

[పోలీసు స్టేషన్‌లో ఎస్ ఐ గారి గది. చాలా సింపుల్‌గా వుంటుంది. ఎస్ ఐ. గారు టోపి మినహా ఫుల్ డ్రస్‌లో వుంటారు. అయితే ఇప్పుడు సిగరెట్ నోటిలో వుంటుంది. దర్జాగా. బడాయిగా. గర్వంగా అగుపిస్తారు! ఒక కాలు కుర్చీలోను ఒక కాలు బయట పెట్టి దర్పంతో వుంటారు.]




(వంటవాడు వంగనామాలతో తయారు. నల్లని విగ్రహం! మొలమీద తుండుగుడ్డ మాత్రమే వుంటుంది. పైన బనీను వుంటుంది.)

[ఎస్.ఐ. గారు కుర్చీ లోపల పెట్టిన కాలు తీసి కాలుగాలిన పిల్లిలా తిరుగుతూ వుంటారు. ఎలుకలా ఒణికిపోతున్నాడు వంటవాడు!)

ఎస్.ఐ : ఏయ్!

వంటవాడు : (ఉలికిపడతాడు)

ఎస్.ఐ : నీ పేరేమిటి? తుమారా నాం.

వం : "కురుపుసామి" అప్పా!!

ఎస్ ఐ. : కురుపులా? గజ్జి కురుపులా? పుండ్లా అప్పా లేదు వప్పా లేదు ఏహ్ సరిగా చెప్పు.

వం : కురుపుసామీ దా సామ్!

ఎస్.ఐ. : దా! గీ!! అంటావా బద్మాష్!

వం : అది దా నా పేరి!

ఎస్ ఐ : (వెక్కిరింపుగా) అయితే నీ ఊరి!

వం : "నల్లతంబినాడు" సార్

ఎస్.ఐ. : ఏంటిరాబాబూ ఈ నల్లా తెల్లా?

వం : అది నా బాంబు వాడి ఊరు సార్!

ఎస్.ఐ : బాంబేమిటిరా బాబు : బాంబు!!

వం : మమ్మల్ని పెట్టినవాడు సార్!

ఎస్.ఐ. : ఏం పెట్టాడురా బాబూ

వం : అది దా సార్ పిల్లల్ని పెట్టినాడు సార్!

ఎస్ ఐ. : సరే నీ బాంబు వాడి పేరేమిటి!

వం : అది దా. అట్టా "కేటు" సార్!

ఎస్.ఐ : నీ బాబు కూడా కేటేనా? కేటు?

వం: లేదు సార్ కేటు అంటే అడిగండి అని సార్ అర్థం. నా బాంబువాడి పేరు "మురుగన్" సార్.

ఎస్ ఐ. : ఏంటి నీ పేరు "కురుపులా?" నీ బాబుగాడి పేరు "మురుగా?? క్యారే! దివాన్.

వం: ఇల్లే ఇల్లే మురుగన్. కళ్ళు పోతాయ్. శివుడు బిడ్డ వాడు సార్! (చెవులు పట్టుకొని గుంజీలు తీస్తాడు. చెవులు పట్టు విడిచి లెంపలు వేసుకుంటాడు)

ఎస్.ఐ. : ఏయ్ సరిగా సమాధానం చెప్పు. లేకుంటే భగల్‌పూర్ జైలుకి పంపేస్తాను. అక్కడ మా వాళ్ళు నిజంగా నీ రెండు కళ్ళూ పీకేస్తారు. పీకి పారేస్తారు! కబడ్దార్.

వం : ఇల్లే. లేదు సార్ రక్షించండి

ఎస్.ఐ: (చేతి కర్రతో మరొక చేతి అరచేతి మీద కొట్టుకుంటూ ఆలోచిస్తాడు- గోప్యంగా. రహస్యంగా అడుగుతున్నట్లు) నిజం చెప్పు. నిన్నదొరగారి ఇంట్లో ఏం జరిగింది?

వం : జరిగింది ...జరిగింది .... తప్పయిపోయిందితప్పయిపోయింది. నేరం జరిగిపోయింది. యొచ్చె పోయింది పోయొచ్చె

## సాహితీ క్విజ్

1. "మండుతున్న తరం"—రచించినది?
2. "చెట్టు నా ఆదర్శం"—అనే కవితా గ్రంథ రచయిత?
3. నిఖిలేశ్వర్—అసలు పేరు?
4. అనువర్తి కోకిల—అనే రచన చేసిన పేరడీ మాస్టర్?
5. "పడవ ప్రయాణం" అన్న ప్రముఖ కథా రచన చేసింది?
6. "బ్యాలడ్" అనే ఇంగ్లీషు పదం ఏ జానపద ప్రక్రియకు దగ్గరగా వుంటుంది?
7. "ఆంధ్రా కబీర్" అనే బిరుదు ఎవరికి సరిపోతుంది?
8. "రంగుల రాట్నం" నవలను వ్రాసినది?
9. మాటల రచయితగా—సినీ సాహిత్య రంగాలలో ముళ్ళపూడివారి అభిమాని?
10. తెలుగునాట గ్రంథాలయోద్యమ రథ సారథి?

—ఎం. డి. సౌజన్య

### సమాధానాలు

1. నిఖిలేశ్వర్
2. ఇస్మాయిల్
3. యాదవరెడ్డి
4. జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి
5. పాలగుమ్మి పద్మరాజు
6. బుర్రకథ
7. వేమన
8. శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ
9. ఎమ్వీయల్
10. హరిసర్వోత్తమరావు

నేరం పోయిచ్చే!

ఎస్.ఐ: అలా దారికి రా! (విజయగర్వంతో తలూపుతాడు. మీసాలు తిప్పుతాడు!)

వం : నేరం. తప్పు అయిపోయింది.

ఎస్.ఐ : నిజం కక్కు క్విక్. త్వరగా

వం : "దోసె"లో "దోమ" పడింది సార్.

ఎస్.ఐ: (మండిపడి) (గట్టిగా అరిచి) దోమా?

వం : దోసెలో దోమ కాక ఏనుగు పడుతుందా సార్?

ఎస్.ఐ : ఇది హాస్యమా! అవహాస్యమా! ఇది సీరియస్ విషయం. హాస్యమనుకున్నావా? జాగ్రత్త కబేళాలో మేకలతోలు వలచినట్టు వలిచేసాను. జాగ్రత్త కబడ్దార్.

వం: క్షమించండి సార్.

ఎస్.ఐ : ఏం జరిగింది చెప్పు. బోలో! నిజం చెప్పు.

వం : నేను "బోలో" "భారత దేశానికి' అనలేను సార్.

ఎస్.ఐ: కాల్చేస్తాను జాగ్రత్త. వంకర టింకర మాటలు కట్టిపెట్టు.

వం: మీ తోడు సార్. మీ మీద వొట్టు.

ఎస్. ఐ: పెద్ద దొరవారి ఇంట్లో నిన్న ఏం జరిగింది? (గంభీరంగా ముఖం పెట్టి గొప్పగా అడిగాడు)

వం: పెద దొరవాడు గారి ఇంటిలో

ఎస్. ఐ: నోరుముయ్!

వం: నాన్

ఎస్ ఐ: నానూ లేదూ పట్టెడా లేదు. (తనలో) (దారికి వస్తున్నాడు. ఇప్పుడు డిటెక్టివ్ లాగ సి. ఐ. డి. లాగా నేనూ కూపీలాగాలి.) (గుప్పు తిప్పి చిటిక వేస్తాడు) నిజం చెప్పు లేకుంటే కైమాగా చేసేస్తాన్. సున్నంలోకి ఎముకలు దొరక్కుండా చేసేస్తాన్. చంపి పాతి పెట్టేస్తాన్ జాగ్రత్త!

వం: (వంటవాడు. ఒణికి పోతాడు) సార్ అని అరుస్తాడు.

ఎస్. ఐ: వీణ్ణి బల్లమీద పడుకోబెట్టి పైన రోలర్ దొర్లించండి. రోడ్ రోలర్ క్రింద రాయిలా నలిగిపోతాడు.

వం. నేను బీదవాణ్ణి సార్. పేదవాణ్ణి సార్. ఒంటరివాణ్ణి. పరదేశిని. బాషరాక నోరు లేని వాణ్ణయి పోతిని సార్! నన్ను విడవండి సార్.

ఎస్ ఐ: విడుదల చేస్తాముర! విడుదల చేస్తాముర! విడుదల చేస్తాం. చిత్రహింసల స్పెషలిస్టు హెచ్. సి. శ్రీరాములు చేతిలోకి విడుదల చేస్తాం! నిన్ను విడుదల చేస్తాం. (అని ఎస్. ఐ. టోపి తీసుకుని నెత్తిన పెట్టుకుని చేతి కర్ర చంకలో సంధించి. విసురుగా వెళ్ళిపోతాడు) [వంటవాడు ఒంటరిగా ఉండి పోతాడు.]

(ఇంతవరకు ఎస్.ఐ. సంభాషణ జరుగుతున్నంత సేపు వేదికమీద పీరుసాయిబూ. వెంకటసామీ. ప్రేక్షకుల వలె వుండి ఎస్. ఐ. సంభాషణలకు దరువుగా. షెబాష్. షెహబాష్. అఛా. బహుత్ అచ్ఛా. బోలో బసాబోలో. బావుంది చాలా బావుంది. ఓ జోహో. ఆ. ఆహా. భలే. భలే భలే అంటూ వుంటాడు!)

[ఇప్పుడు మెల్లగా. చల్లగా వంటవాని వద్దకు శ్రేయోభిలాషులుగా వస్తారు. వచ్చి స్నేహాభిలాషివలె సలహాలు ఇస్తారు.]

పీరు : (వంటవానిని ఉద్దేశించి) భాయీ! తమ్ముడూ!

వెంకట : తమ్ముడూ.

వంటవాడు ఇద్దరివైపు చూస్తాడు.

పీరు : నామాట విను.

వం : అలాగే (అని తల వూపుతాడు.)

వెంకట ; ఆ చిత్రహింసల శ్రీరాములుగాడి చేతిలో పడకు.

వం :(వంటవాడు నమస్కారం చేస్తాడు.)

పీరు: వాడు నీతో నిజం చెప్పిస్తాడు.

వం : ఆఁ (అరుస్తాడు)

వెం : అయితే నీ కళ్ళలో కలిగం పెడతాడు.

వం : బాబోయ్.

పీరు : నీ ఆసనంలో కారం పెడతాడు.

వం : అమ్మబాబోయ్.

వెం : నీ వెంట్రుకలు ఒకొకటి ఊడపీకి బాధపెడతాడు.

వం : అమ్మబాబోయ్ (గుండెలు బాదుకుంటాడు)

పీరు : గోడకుర్చీ వేయిస్తాడు.

వం : అరె బాపురే.

వెం : గోళ్ళలో సూదులు గుచ్చుతాడు.

వం ; ఎన్న అప్పా.

పీరు : బరువైన రాళ్ళు ఎత్తిస్తాడు.

వం : హాఁ (ఏడుస్తాడు)

వెం : కొట్టి. తిట్టి. తన్ని. గుద్ది. తొక్కి. పొడిచి బాధిస్తాడు. మెడకు గుదిబండ వేస్తాడు.

వం : నారాయణ (బావురుమంటాడు)

పీరు : ఒకవేళ దెబ్బలకు చస్తే మత్తుమందు ఎక్కించి అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడని ప్రచారం చేసి. శవాన్ని శాస్త్రరీత్యా పోస్టుమార్టమ్‌కు పంపి కథ ముగిస్తాడు.

వం : ముడుగన్ (నమస్కారం చేస్తాడు)

వెం : దేవుడి ముఖం చూసి నిజం చెప్పి నేరం ఒప్పేసుకో బాబూ.

(ఇంకా వుంది)

## జి. ఎస్. ఆర్. మూర్తి నాటక పరిషత్

జి. ఎస్. ఆర్. మూర్తి నాటక కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈ ఏడాది ఏప్రిల్ 27 నుంచి మే ఒకటవ తేదీవరకు విజయవాడలోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో అఖిలభారతస్థాయి నాటక. నాటిక పోటీలు నిర్వహించనున్నట్టు. దరఖాస్తుల స్వీకరణకు 28-2-84 వ తేదీని తుది గడువుగా నిర్ణయించినట్టు పరిషత్ ప్రధాన కార్యదర్శి తెలిపారు ఈ పరిషత్‌లో ప్రదర్శనకు ఎన్నికైన ప్రతి నాటకానికి రూ 1000/–. ప్రదర్శనకు ఎన్నికైన ప్రతి నాటికకు రూ 600/- ప్రథమ బహుమతి పొందిన నాటకానికి రూ 2000/–. ద్వితీయ బహుమతి పొందిన నాటకానికి రూ 1500/–. ప్రథమ బహుమతి పొందిన నాటికకు రూ 1500–. ద్వితీయ బహుమతి పొందిన నాటికకు రూ 1000/- నగదు అందజేస్తారని తెలియజేశారు.

## సమాచారం

### 'ప్రళయఘోష'

హన్మకొండ జిల్లా గ్రంథాలయంలో ఇటీవల శ్రీ కనుకుంట్ల చక్రపాణి "ప్రళయఘోష" కవితా సంకలనం ఆవిష్కరణోత్సవ సభను ఆచార్య శ్రీ కేతవరపు రామకోటిశాస్త్రి అధ్యక్షతన సారస్వత మిత్రమండలి వారు ఏర్పాటుచేశారు.

శ్రీ కాళోజీ రామేశ్వరరావు పుస్తకావిష్కరణ కావించారు.

శ్రీ టి శ్రీరంగస్వామి పుస్తక పరిచయం కావిసూ. ఇందులోని కవితలు సామాజిక స్పృహతో చైతన్య భరితంగా వున్నాయన్నారు.

డాక్టర్ ఆర్. మాధవరావు. శ్రీ కె. ఎస్. ఆర్. జి. ప్రసాద్. శ్రీ అనుముల కృష్ణమూర్తి ప్రసంగించారు.

డాక్టర్ రామకోటి శాస్త్రి అధ్యక్షోపన్యాసం కావించారు.

రచయిత శ్రీ కనుకుంట్ల చక్రపాణి ఈ సమాజంలో పేరుకుపోయిన దుర్నీతి తొలగిపోవాలని ఆశించి చేసిన ప్రయత్నమే ఈ పుస్తక రూపం అని తెలుపుకున్నారు.

శ్రీ పి. ధరణీశ్వర్‌రావు చక్రపాణిగారి కృషిని కొనియాడగా. శ్రీ నమిలికొండ బాలకిషన్‌రావు రచయితను పుష్పమాలాలంకృతుని కావించారు.

సంస్థ కార్యదర్శి శ్రీ పొట్లపల్లి శ్రీనివాసరావు తొలుత స్వాగతం పలుకగా అధ్యక్షుడు శ్రీ శీలం రాజేశం వందన సమర్పణచేశారు.